This Question paper contains 4 Printed Pages.

SOCIAL STUDIES, Paper-I

(Telugu version)

Parts A and B

Time : 2 ½ Hours] **[Maximum Marks : 50**

Instructions :

1. Answer the questions under Part-A on a separate answer abook.
2. Write the answers to the questions under Part-B on the Question Paper itself and attach it to the answer book of Part-A.
3. Attach the given outline Map of the India with the answer book of Part-A.

Part - A

Time : 2 Hours ***Marks : 35***

SECTION - I 5 x 2 = 10

సూచనలు : 1. ప్రతి గ్రూపు నుండి రెండింటికి తక్కువ లేకుండా ఏవైనా ఐదు ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

2. ప్రతి ప్రశ్నకు రెండు మార్కులు

GROUP - A

1. గోదావరి ఒక ద్వీపకల్ప నది. ఇది తూర్పుకు ప్రవహించి బంగాళాఖాతంలో కలుస్తుంది. ఇలాంటి ద్వీపకల్ప నదుల లక్షణాలను రాయండి.

2. "పట్టణీకరణ పెరగడమంటే ప్రజల అవకాశాలు పెరగడం, ఆర్థిక కార్యకలాపాలు పెరగడం వంటివి ఒక్కటే కాదు. దాని వల్ల ఎన్నో సమస్యలు కూడా ఉత్పన్నమవుతాయి."

   పట్టణ ప్రజల జీవన పరిస్థితులపైన నీ అభిప్రాయం ఏమిటి ?

3. కింది పేరా చదివి సమాధానం రాయండి.

   భారతదేశంలో 2001 జనాభా లెక్కల ప్రకారం 30.7 కోట్ల మంది వలస వెళ్లారు. అనేక కారణాల వలన వలసలు జరగవచ్చు. ఆడవారిలో వలస వెళ్లడానికి వివాహం ప్రధాన కారణం కాగా, మగ వారిలో ఉపాధి కోసం అన్వేషణ ప్రధాన కారణం. ఉన్న ఊరిలోని ఉపాధి అవకాశాలపై అసంతృప్తి, విద్యకు మెరుగైన అవకాశాలు, వ్యాపారంలో నష్టాలు, కుటుంబ తగాదాలు వంటివి జనగణన సర్వేలో ప్రజల వలసలకు కారణాలుగా పేర్కొన్నారు.

   వలసల వలన ఎలాంటి పర్యవసానాలు కలుగుతాయని నీవు భావిస్తున్నావు?

4. పట్టణ ప్రాంతాలలో మురికి వాడలు ఏర్పడకుండా నిరోధించడానికి ఏవైనా నాలుగు పరిష్కారాలు సూచించండి.


GROUP - B

5. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో నివశించే బాలికల లక్ష్యాలు ఒకే విధంగా ఉంటాయా? వారి దృష్టిలో అభివృద్ధి అనే అంశం పట్ల భావనలు విభిన్నంగా ఎందుకు ఉంటాయి?

6. సేవారంగం ఇతర రంగాలకంటే ఎలా భిన్నమైనది. కొన్ని ఉదాహరణలతో వివరించండి ?

7. ఆహార భద్రత గురించి మీ ప్రాంత ప్రజలలో అవగాహన కలిగించడానికి ఒక కరపత్రం తయారుచేయాల్సి వచ్చినప్పుడు దానిలో నీవు ఏ ఏ అంశాలు పొందుపరుస్తావు?

8. క్రింద ఇచ్చిన పటాన్ని పరిశీలించి ప్రశ్నలకు సమాధానాలు రాయండి.



ఎ) జనవరి నెలలో సగటు ఉష్ణోగ్రత 20 డిగ్రీల సెంటీగ్రేడు ఉన్న రాష్ట్రాలు ఏవి?

బి) ఉత్తర భారత దేశానికి వెళ్లే కొలది ఉష్ణోగ్రత ఎందుకు తగ్గుతుందని నీవు అనుకొంటున్నావు.

SECTON - II

సూచన : క్రింది ప్రశ్నలలో నాలుగింటికి ఒకటి లేదా రెండు వాక్యాలలో సమాధానాలు వ్రాయండి. 4 X 1 = 4

9. కొన్ని ప్రదేశాలు చక్కని నివాస ప్రాంతాలుగా ఎక్కువ మందిని ఆకర్షస్తుంటాయి. దీనికి గల కారణాలు ఏమిటి?

10. బహుళ జాతి సంస్థలు పని ప్రదేశాన్ని ఎంచుకోవడానికి ఉపయోగించే సాధారణ సూచికలను రెండింటిని తెల్పండి.

11. రేషన్ కార్టులలో ఎన్ని రకాలుంటాయి? వాటిని గురించి తెలపండి.

12. విద్యుత్ సౌకర్యం ఏర్పడిన తరువాత వ్యవసాయం నీటి పారుదల వ్యవస్థలలో ఎలాంటి మార్పులు చోటుచేసుకుంటాయో రాంపురం ఉదంతం ఆధారంగా వివరించండి.

13. ప్రపంచీకరణ మీ ప్రాంతాన్ని ఏ విధంగా ప్రభావితం చేసిందని నీవు భావిస్తున్నావు?

14. వ్యవసాయంతోపాటూ పాడి పరిశ్రమ కూడా అభివృద్ధి చెందడం వల్ల స్థానికంగా ఎలాంటి ఉపయోగాలు కలుగుతున్నాయి ?

SECTION - III

సూచన : ప్రతి భాగము నుండి రెండేసి ప్రశ్నలు చొప్పున నాలుగు ప్రశ్నలకు సమాధానాల రాయండి.


4 X 4 = 16

GROUP-A

15. భారతదేశ భౌగోళిక స్వరూపాన్ని పూర్తిగా అర్థంచేసుకోడానికి నీవు పరిశీలించవలసిన విభాగాలేవి? వాటి గురించి వివరించండి ?

16. భూగోళం వేడెక్కడం అంటే ఏమిటి? దీని వలన కలిగే నష్టాలను వివరించడానికి ఏఏ చర్యల చేపట్టటడం అవసరం అని నీవు భావిస్తున్నావు?

17. క్రింది గ్రాఫ్‌ను పరిశీలించి ప్రశ్నలకు సమాధానాలు రాయండి.



ఎ) పైన ఇచ్చిన గ్రాఫ్ మనకు ఏ విషయాన్ని తెలుపుతుంది?

బి) ఏ సంవత్సరంలో అతి తక్కువ స్త్రీ, పురుష నిష్పత్తి నమోదయింది. దీనికి కారణం ఏమిటి?

సి) స్త్రీ, పురుష నిష్పత్తిని ఎలా లెక్కగట్టారు ?

డి) స్త్రీల సంఖ్య 935 కంటే ఎక్కువగా ఎన్నిసార్లు నమోదు అయ్యింది ?

18. మీ ప్రాంతములో ఏఏ అవసరాలకు నీటిని తప్పని సరిగా కొనుగోలు చేయవలసి వస్తున్నది. ఈ పరిస్థితులు ఏర్పడడానికి గల కారణాలను వివరించండి.

GROUP-B

19. విదేశీ పెట్టుబడి, వాణిజ్యాలపై భారత ప్రభుత్వం ఆంక్షలు విధించడానికి కారణాలు ఏమిటి ? ఈ ఆంక్షలను అది ఎందుకు తొలగించాలని అనుకుంది ?

20. ఎండో సల్ఫాన్ వాడకాన్ని నిషేధిస్తూ న్యాయస్థానం జారీ చేసిన ఆదేశాలలో ఆ పురుగుమందులు వాడకం జీవించే హక్కుకు (రాజ్యాంగములోని 21వ అధికరణం ప్రకారం) భంగం కల్గించడం అవుతుంది? జీవించే హక్కుకు ఎండో సల్ఫాన్ ఎలా భంగం కల్గిస్తుందో వివరించండి.

21.క్రింది పట్టికను చదవండి. ప్రశ్నలకు సమాధానం రాయండి.

పట్టిక 9.1 : డిసెంబరు 2011లో వివిధ వ్యవసాయ పనులకు ఆంధ్రప్రదేశ్‌లో రోజువారీ కూలి రేట్లు (రూపాయలలో)

కార్మికులు	దున్నటం	విత్తటం	కలుపు తీయటం	నాట్లు వేయటం	కోత	పోత	నూర్పిడి	పత్తి ఏరడం
పురుషులు	214	197	215	-	164	168	152	-
స్త్రీలు	-	152	130	143	126	124	118	136

ఎ) కేవలం పురుషులు మాత్రమే చేస్తున్న పనులేవి.

బి) కేవలం స్త్రీలు మాత్రమే చేస్తున్న పనులేవి ?

సి) ఏ ఏ పనుల్లో స్త్రీ, పురుషుల కూలీలలో ఎక్కువ వ్యత్యాసం ఉంది.

డి) పురుషుల కంటే స్త్రీలకు తక్కువ కూలీ ఇవ్వటానికి కారణాలు ఏమిటి?

22. మన దేశ ప్రజలకు ఆహారాన్ని పొందే హక్కు కల్పించడంలో ఉద్దేశ్యం ఏమిటి? ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సబ్సిడీ ధరలకు ఆహారం అందించే విధానాన్ని సమర్థంగా అమలు చేయడానికి నీవు ఇచ్చే సలహాలేమిటి?

SECTON - IV

23. మీకు ఇవ్వబడిన భారతదేశ పటంలో ఈ క్రింది వానిని గుర్తించండి. 1 X 5 = 5

ఎ) 1. కృష్ణానది ప్రవాహ మార్గము
2. అనైముడి శిఖరము
3. లక్ష దీవులు
4. కన్యాకుమారి
5. పశ్చిమ కనుమలు

(లేక)

బి) 1. సర్కారు తీరము
2. తూర్పు, పశ్చిమ కనుమలు కలిసే ప్రాంతం.
3. పులికాట్ సరస్సు
4. కర్కట రేఖ.
5. ఇందిరా పాయింట్

-×0×-

This Question paper contains 4 Printed Pages.

SOCIAL STUDIES, Paper-I

(Telugu version)

Parts A and B

Time : 2 ½ Hours] **[Maximum Marks : 50**

Part - B

Time : 30 minutes ***Marks :15***

Note : *1. Answer **all** the questions.*
2. Each question carries ½ mark.
3. For questions from 1 to 20, answers are given under A, B, C and D. Candidate must use the CAPITAL LETTERS while answering the multiple choice questions.
*4. Marks will **not** be awarded in case of any over-writing, re-writing or erased answers.*

Note : *Answer the following questons in the space provided and **attach** it to the main answer book of **Part - A**.*

సూచన : ఈ క్రింది వానికి సరియైన సమాధానమును ఎన్నుకుని ఎదురుగా గల బ్రాకెట్లలో వ్రాయండి.

20 ×½ = 10

1. కిందివానిలో భారతదేశ ప్రామాణిక కాల మండల రేఖాంశం. ( )

(A) $98^0 27'$ తూర్పు రేఖాంశము.

(B) $82^0 30'$ తూర్పు రేఖాంశము.

(C) $92^0 30'$ తూర్పు రేఖాంశము.

(D) $72^0 30'$ తూర్పు రేఖాంశము.

2. చెన్నై, ఢిల్లీ నగరాల మధ్య పూర్తి తేడాగా కనిపించే అంశం. ( )

(A) రేయింబవళ్ళ వ్యత్యాసము

(B) రాత్రి పగలు ఉష్ణోగ్రత

(C) పవనాలు వీచే వేగము

(D) పవనాలు వీచే దిశ.

3. కృష్ణ, గోదావరి వంటి నదులు తూర్పుకు ప్రవహించుటకు కారణం ( )

(A) పశ్చిమ కనుమలలో పుట్టడం

(B) దక్కను పీఠభూమి పడమరకు వాలి ఉండడం

(C) తూర్పు దిక్కున బంగాళాఖాతం ఉండడం

(D) నదులు జన్మస్థానం సముద్రానికి దగ్గరగా ఉండడం

4. భారతదేశంలో మొట్టమొదటి సంపూర్ణ జనగణన ఈ సంవత్సరంలో జరిగింది. ( )

(A) 1972

(B) 1881

(C) 1771

(D) 1901

5. గన్నవరం విమానాశ్రయం ఈ నగరానికి సమీపంలో ఉంది ( )

(A) కర్నూలు

(B) నెల్లూరు

(C) విజయవాడ

(D) విజయనగరం

6. పట్టణ ప్రాంతాల్లో ఉద్యోగాలు సులువుగా లభించక పోవడానికి ఇది కారణం. ( )

(A) పరిచయాలు లేకపోవడం

(B) పోటీ ఎక్కువగా ఉండడం

(C) ఉద్యోగానిక కావలసిన నైపుణ్యాలు లేకపోవడం

(D) కొత్తవారిని నమ్మక పోవడం

7. భారతదేశంలో పౌష్టికాహారలోపం ఒక ప్రధాన సమస్యగా ఉందని వీరు నిర్వహించిన సర్వే ద్వారా తెలియజేశారు. ( )

(A) జాతీయ పౌష్టికాహార సంస్థ (NIN)

(B) సమగ్ర శిశు అభివృద్ధి ప్రాజెక్ట్ (ICDS)

(C) భారత ఆహార సంస్థ (FCI)

(D) ప్రజా పంపిణీ వ్యవస్థ (PDS)

8. స్థూల జాతీయోత్పత్తిని ఒక ఆర్థిక వ్యవస్థలో ఒక సం॥లో ఉత్పత్తి చేసిన ఏ వస్తువుల మొత్తం విలువ ఆధారంగా లెక్కిస్తారు? ( )

(A) అంతిమ వస్తువులు, సేవలు

(B) అన్ని మాధ్యమిక వస్తువులు, సేవలు

(C) అన్ని అంతిమ, మాధ్యమిక వస్తువులు, సేవలు

(D) విదేశాల నుండి వచ్చిన వస్తు సేవల విలువ.

9. ఈ క్రింది వాటిలో ఉత్పత్తి కారకం కానిది. ( )

(A) భూమి

(B) శ్రమ

(C) రవాణా సౌకర్యాలు

(D) మూలధనం

10. అంతర్జాతీయ వాణిజ్యంలో సరళీకృత విధానాల ఏర్పాటు, అమలును పర్యవేక్షించే సంస్థ. ( )

(A) U.N.O.

(B) W.T.O.

(C) W.H.O.

(D) I.L.O.

11. 1943-45 సంత్సరాల మధ్య తీవ్రమైన కరువు సంభవించిన ప్రాంతం. ( )

(A) పంజాబ్

(B) గుజరాత్

(C) కేరళ

(D) బెంగాల్

12. చిప్కో ఉద్యమం ఈ నదీ పరివాహ ప్రాంతంలో ప్రారంభం అయింది. ( )

(A) తపతి నది

(B) దామోదర నది

(C) నర్మదా నది

(D) మహానది

13. వలసలు ప్రధానంగా జరిగే ప్రాంతములు ( )

(A) పట్టణాల నుండి గ్రామాలకు

(B) గ్రామాల నుండి గ్రామాలకు

(C) గ్రామాలనుండి పట్టణాలకు

(D) పట్టణాల నుండి పట్టణాలకు

14. మురికివాడలు వృద్ధిచెందడానికి ముఖ్య కారణం ( )

(A) పట్టణాలకు జనాభా అధికంగా వలస రావడం

(B) పరిశుభ్రంగా ఉండే నివాస ప్రాంతాలు లేకపోవడం

(C) పట్టణాలకు వలస వచ్చే వారికి పరిశుభ్రత పట్ల అవగాహన లేక పోవడం

(D) ప్రణాళికా బద్దంగా నివాస ప్రాంతాలు అభివృద్ధి చెందక పొవడం

15. మధ్యాహ్న భోజన పథకం అమలు ద్వారా కలిగే ప్రధాన ప్రయోజనం. ( )

(1) పిల్లల హాజరు శాతం పెరగడం.

(2) పిల్లల్లో అభ్యసన నాణ్యత, సామర్థ్యాల సాధన పెంపొందడం

(3) విద్యార్థులకు పౌష్టికాహారం అందడం

(4) తల్లిదండ్రుల ఆర్థిక స్తోమత పెరగడం

(A) 3 మరియు 1 (B) 1 మరియు 2 (C) 1 మరియు 4 (D) 3 మరియు 4

16. ఖనిజ వనరులు, అనుకూల వాతావరణం ఉండడం అనేది ఈ రకమైన పెట్టుబడి. ( )

(A) సహజ పెట్టుబడి

(B) కృత్రిమ పెట్టుబడి

(C) ప్రైవేటు పెట్టుబడి

(D) ప్రభుత్వ పెట్టుబడి

17. మన దేశానికి సహజ రక్షణ కవచాలు అని భావించడానికి కారణమైన పర్వతాలు ( )

(A) ఆరావళి పర్వతాలు

(B) వింధ్య సాత్పురా పర్వతాలు

(C) హిమాలయ పర్వతాలు

(D) పడమటి కనుమలు

18. తెలంగాణ నూతన రాష్ట్రంగా ఆవిర్భవించడం వలన ప్రస్తుతం, ఆంధ్రప్రదేశ్ ఏ రాష్ట్రంతో సరిహద్దును కోల్పోయింది. ( )

(A) ఒరిస్సా

(B) మహారాష్ట్ర

(C) కర్నాటక

(D) తమిళనాడు

19. ఒక రాష్ట్ర జనసాంద్రతను దీని ఆధారంగా లెక్కిస్తారు. ( )

(1) రాష్ట్ర విస్తీర్ణం

(2) జనసంఖ్య

(3) సహజ వనరులు

(4) తలసరి ఆధాయం

(A) 1 మరియు 2 (B) 2 మరియు 3 (C) 3 మరియు 4 (D) 1 మరియు 4

20. బహుళజాతి సంస్థలు రావడం వలన కలిగే ముఖ్య ప్రయోజనం. ( )

(A) ప్రజలకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయి.

(B) బహుళ జాతి సంస్థలు తమ లాభాల్ని ప్రభుత్వానికి పంచుతాయి.

(C) రవాణా సౌకర్యాలు పెరుగుతాయి.

(D) ఖరీదైన వస్తువులు కూడ తక్కువ ధరకే దొరుకుతాయి.

II. **ఈ క్రింది ఖాళీలను పూరింపుము.** 5 x ½= 2½

21. నైరుతి రుతుపవనాలు ..... రాష్ట్రంలో ప్రారంభమవుతాయి.

22. లక్షదీవులు ..... చేత నిర్మితమైనాయి.

23. 2001 సం॥ ప్రకారం ..... రాష్ట్రంలో అత్యల్ప జనసాంద్రత ఉన్నది.

24. SEZ ను విస్తరించి రాయగా .....

25. భారతదేశంలో ..... ను అతి పెద్ద నదీ ద్వీపకల్పంగా పేర్కొంటారు.

III. **జతపరచండి.** 5 x ½= 2½

26. అణువిద్యుత్ కేంద్రం	(	)	a) రొయ్యల పెంపకం
27. అసంఘటిత రంగ ఉపాధి	(	)	b) వ్యవసాయము, పాడిపరిశ్రమ
28. హరిత విప్లవం.	(	)	c) భారత ఆహార నిల్వలు
29. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ	(	)	d) తిరువనంతపురం
30. బఫర్ నిల్వలు	(	)	e) కుడంకుళం
			f) తునికాకు సేకరణ
			g) గోధుమ పంట
			h) బ్యాంకులో నగదు దాచుకోవడం.

This Question paper contains 4 Printed Pages.

SOCIAL STUDIES, Paper-II

(Telugu version)

Parts A and B

Time : 2 ½ Hours] **[Maximum Marks : 50**

Instructions :

1. Answer the questions under Part-A on a separate answer abook.
2. Write the answers to the questions under Part-B on the Question Paper itself and attach it to the answer book of Part-A.
3. Attach the given outline Map of the World with the answer book of Part-A.

Part - A

Time : 2 Hours ***Marks : 35***

SECTION - I 5 x 2 = 10

సూచనలు : 1. ప్రతి గ్రూపు నుండి రెండింటికి తక్కువ లేకుండా ఏవైనా ఐదు ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

2. ప్రతి ప్రశ్నకు రెండు మార్కులు

GROUP - A

1. ప్రాచీన సాంప్రదాయాలను, విదేశీ శక్తులను చైనాలోని యువకులు వ్యతిరేకించడానికి ఏ ఏ అంశాలను నీవు కారణాలుగా పేర్కొంటావు?

2. కింది విషయాన్ని చదివి, అర్థంచేసుకొని సమాధానం రాయండి.

"ఈ యుద్ధం ముగింపు దశకు చేరుకుంటున్న తరుణంలో మిత్రదేశాలలో ముఖ్యమైన బ్రిటన్, ఫ్రాన్స్, అమెరికా, రష్యా, చైనా, ఐక్యరాజ్య సమితి ఏర్పాటుకు ఒక పత్రాన్ని తయారుచేశాయి. ఈ పత్రం యుద్ధాలను నివారించి శాంతిని నెలకొల్పే అంశానికే కాకుండా ప్రజలందరికీ స్వేచ్ఛ, సమానత్వం లభించేలా, పేదరికం, ఆకలి వంటి దుర్భర పరిస్థితులకు అంతం పలికేలా, మానవ హక్కుల కల్పనకు ప్రాధాన్యమిచ్చింది."

మిత్ర దేశాలు ఐక్యరాజ్యసమితిని స్థాపించడం ద్వారా ఏమి సాధించాలని భావించాయి?

3. **క్రింది కాల పట్టికను పరిశీలించి ప్రశ్నలకు జవాబు ఇవ్వండి.**


కాలపట్టిక - II

వైమర్ గణతంత్ర రాజ్యంగా ప్రకటన	నవంబర్ 9, 1918
హిట్లర్ జర్మనీకి ఛాన్సలర్ గా కావడం	జనవరి 30, 1933
జర్మనీ పోలెండ్‌పై దండెత్తడం, రెండవ ప్రపంచ యుద్ధం ప్రారంభం	సెప్టెంబర్ 1, 1939
యు.ఎస్.ఎస్.ఆర్. పై జర్మనీ దడెత్తడం	జూన్ 22, 1941
యూధులపై సామూహిక హత్యాకాండ	జూన్ 23, 1941
అమెరికా సంయుక్త రాష్ట్రాలు రెండవ ప్రపంచ యుద్ధంలో చేరడం	డిసెంబర్ 8, 1941
సోవియట్ సేనలు ఔష్‌విట్జ్‌కు విముక్తి కల్పించడం	జనవరి 27, 1945
యూరప్‌లో కూటమిగా సాధించిన విజయం	మే 8, 1945

ఎ) రెండవ ప్రపంచ యుద్ధం ఏ కారణంచేత ప్రారంభమైనది చెప్పవచ్చు ?

బి) ప్రపంచ చరిత్రలో 1941లో జరిగిన కీలక ఘట్టాలు ఏవి?

4. **ఈ క్రింది పటాన్ని పరిశీలించి ప్రశ్నలకు జవాబులు రాయండి.**



ఎ) జపాన్ నియంత్రణలో లేని ఏవేని రెండు దేశాలను పేర్కొనండి.

బి) జపాన్ నియంత్రణలో ఉన్న జపాన్‌కు పశ్చిమ వైపున ఉన్న రెండు ప్రాంతాలను పేర్కొనండి.

GROUP - B

5. రాష్ట్రాల పునర్‌వ్యవస్థీకరణ సంఘాన్ని గూర్చి రాయండి ? దీనివల్ల కలిగిన ప్రయోజనాలు ఏమిటి?

6. కింది సమాచారం చదవండి. సమాధానం రాయండి.

"కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి, జాతీయ, ప్రాంతీయ పార్టీలు కలసి ఒప్పందాలకు రావలసి వచ్చింది. దీనివల్ల రాజకీయ దృష్టి కోణాల పట్ల కేంద్రప్రభుత్వాలు సున్నితంగా వ్యవహరించవలసిన పరిస్థితి ఏర్పడింది."

సంకీర్ణ ప్రభుత్వాలు రాజకీయ అనిశ్చితికి దోహదపడుతున్నాయి. వ్యాఖ్యానించండి?

7. **ఇచ్చిన దత్తాంశాన్ని చదివి ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

1980ల నుంచి సంకీర్ణ ప్రభుత్వాలు కొన్ని రాజకీయ పార్టీలు

నేషనల్ ఫ్రంట్ 1989-1990	యునైటెడ్ ఫ్రంట్ 1996-1998	నేషనల్ డెమోక్రాటిక్ అలయన్స్ 1998-2004
అధికారంలో ఉన్న పార్టీలు	అధికారంలో ఉన్న పార్టీలు	అధికారంలో ఉన్న పార్టీలు
జెడి, డిఎంకె, ఎజిపి, టిడిపి జమ్ము & కాశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్స్ (జెకె ఎన్‌సి)	జెకెఎన్‌సి, టిడిపి, టిఎంసి, సిపిఐ, ఎజిపి, డిఎంకె, ఎంజిపి,	జెడియు, ఎస్ఎడి, ఎఐఎడిఎంకె, జెకెఎన్‌సి, తృణమూల్ కాంగ్రెస్, బిజూ జనతా దళ్, శివసేన
మద్దతునిచ్చిన పార్టీలు సిపిఎం, సిపిఐ, బిజెపి	**మద్దతునిచ్చిన పార్టీలు సిపిఎం**	**మద్దతునిచ్చిన పార్టీలు టిడిపి**

ఎ) నేషనల్ ఫ్రంట్, యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వాలలో అధికారంలో ఉండి నేషనల్ డెమాక్రటిక్ అలయెన్స్ ప్రభుత్వానికి బయటనుండి మద్దతు ఇచ్చిన పార్టీ ఏది?

బి) మూడు ప్రభుత్వాలలోను అధికారంలో కొనసాగిన పార్టీ ఏది?

8. రంగయ్య ఒక పేద రైతు. ఆక్రమణకు గురైన తన పొలాన్ని కోర్టు ద్వారా కాపాడుకోవాలనుకున్నాడు. కోర్టు ఫీజులు, ఇతర ఖర్చులు భరించలేని ఇలాంటి పేద ప్రజలకు మన దేశంలో లభించే ఉచిత న్యాయ సేవలు ఏవి?


SECTON - II

సూచన : క్రింది ప్రశ్నలలో నాలుగింటికి ఒకటి లేదా రెండు వాక్యాలలో సమాధానాలు రాయండి.

4 X 1 = 4

9. స్వేచ్ఛ మనకు రాజ్యాంగం ప్రసాధించిన ఒక వరం అంటారు. ఇలా భారత రాజ్యాంగ ప్రవేశికలో పొందుపరచిన మౌలిక ఆదర్శాలను గురించి రాయండి.
10. ఒక దేశం అభివృద్ధి చెందాలంటే ప్రపంచ దేశాలతో సరైన సంబంధాలు నెలకొల్పుకోవడం అవసరం అని మీరు అంగీకరిస్తారా? అయితే మన దేశం అనుసరించాల్సిన విదేశీ సూత్రాలు ఎలా ఉండాలి.
11. ప్రపంచ యుద్ధాల అనంతరము ఏర్పడిన రెండు ప్రధాన సైద్ధాంతిక, రాజకీయ శిభిరాలు ఏవి ?
12. 1880 నుండి 1914 మధ్యకాలంలో అగ్రదేశాల సైనిక ఖర్చును తెలిపే బార్ గ్రాఫ్‌ను పరిశీలించండి.

గ్రాఫ్ : 2 ఆయుధ పోటీ



గత 30 సం॥రాలలో అగ్రదేశాల సైనిక ఖర్చులో వచ్చిన మార్పు ఏమిటి? దీనికి కారణం ఏమిటని మీరు భావిస్తున్నారు?

13. "16వ లోక్‌సభ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ 282, భారత జాతీయ కాంగ్రెస్ 44, శివసేన 18, తెలుగుదేశం పార్టీ 16 స్థానాలను దక్కించుకొన్నాయి." ఈ పరిస్థితులలో ఏ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలదు? ఎందుకు?
14. భారత స్వాతంత్రోద్యమంలో సుభాష్‌చంద్రబోస్, మహాత్మాగాంధీలు అనురించిన మార్గాలు ఏమిటి?

SECTON - III

Group - A

సూచన : ప్రతి విభాగము నుండి రెండేసి ప్రశ్నల చొప్పున నాలుగు ప్రశ్నలకు సమాధానములు వ్రాయండి.

4 X 4 = 16


15. ప్రపంచములో సంభవించిన రెండు ప్రపంచ యుద్ధాలకు గల ప్రధాన కారణములను పేర్కొనండి ?

16. దేశ విభజన నాటి నుండి రాజకీయాలను మతము ప్రభావితం చేస్తోంది అనడానికి నిదర్శనాలు రాయండి.

17. యూదులను జర్మనీకి శత్రువులుగా చేయాలని హిట్లర్ కోరుకున్నాడని మీరు భావిస్తున్నారా? ఎందుకు?

18. క్రింది కాలపట్టిక చదివి సమాధానాలు రాయండి.

కాల పట్టిక-I



1. రష్యాలో ప్రజాస్వామ్య కార్మిక పార్టీ ఏర్పడడానికి కారణమేమిటి?

2. రక్తసిక్త ఆదివారం అనే పేరు ఎందుకు వచ్చింది?

3. పౌర యుద్ధం వలన కలిగిన ఫలితం ఏమిటి?

4. పై సంఘటనలలో బోల్షివిక్కులు ఎవరి నాయకత్వంలో పోరాడారు?

Group - B

19. సమాఖ్య రాజ్యం అంటే ఏమిటి? అమెరికా రాజ్యాంగంలోని ఏ ఏ అంశాలను భారత రాజ్యాంగ సమాఖ్య లక్షణాలలో గుర్తించవచ్చు.

20. అమెరికాలోని నల్లజాతీయులు, మైరాపైబీ ఉద్యమాల మధ్య పోలికలు, వ్రాయండి ?

21. "భాషా ప్రయుక్త రాష్ట్రాల ఆవిర్భావం జాతీయ భాష ప్రాధానతపై ప్రభావం చూపిందని మీరు భావిస్తున్నారా? మీ సమాధానాన్ని సమర్థించండి.

22. సామాజిక ఉద్యమాల మౌళిక అంశాలను ప్రజలకు తెలపాలని మీరు తయారుచేసే పోస్టర్‌లో ఏ ఏ అంశాలను పొందుపరుస్తారు ?

SECTON - IV

23. **మీకు ఇచ్చిన ప్రపంచ పటం నందు ఈ క్రింది వాటిని గుర్తించండి.** 5 X 1 = 5



ఎ) 1. బ్రిటన్ 2. వియత్నాం 3. చైనా 4. జపాన్ 5. న్యూయార్క్

(లేదా)

బి) 1. ఫ్రాన్స్ 2. జర్మనీ 3. క్యూబా 4. అమెరికా 5. ఇండియా

This Question paper contains 4 Printed Pages.

SOCIAL STUDIES, Paper-II

(Telugu version)

Parts A and B

Time : 2 ½ Hours] **[Maximum Marks : 50**

Part - B

Time : 30 minutes ***Marks :15***

Note : *1. Answer **all** the questions.*
2. Each question carries ½ mark.
3. For questions from 1 to 20, answers are given under A, B, C and D. Candidate must use the CAPITAL LETTERS while answering the multiple choice questions.
*4. Marks will **not** be awarded in case of any over-writing, re-writing or erased answers.*

Note : *Answer the following questons in the space provided and **attach** it to the main answer book of **Part - A**.*

సూచన : ఈ క్రింది వానికి సరియైన సమాధానమును ఎన్నుకుని ఎదురుగా గల బ్రాకెట్లలో వ్రాయండి.

$20 \times ½ = 10$

1. ఈ క్రింది వానిలో ఐక్యరాజ్య సమితిలో శాశ్వత సభ్యదేశాలు ( )

(A) ఫ్రాన్స్, ఇంగ్లాండ్, జర్మనీ, చైనా, రష్యా

(B) చైనా, రష్యా, ఫ్రాన్స్, ఇంగ్లాండ్, ఇటలీ

(C) చైనా, రష్యా, ఫ్రాన్స్, ఇంగ్లాండ్, హాలండ్

(D) ఫ్రాన్స్, చైనా, అమెరికా సంయుక్త రాష్ట్రాలు, ఇంగ్లాండ్, రష్యా

2. ప్రస్తుతం ఒక దేశం రెండ దేశంతో దురహంకారపూరితంగా ప్రవర్తిస్తే రెండవ దేశం ఈ విధంగా చేయాలి ( )

(A) తాను కూడా దురహంకార పూరితంగా వ్యవహరించాలి

(B) ఇచ్చి పుచ్చుకునే ధోరణిని ప్రదర్శించాలి.

(C) సైన్యాన్ని, ఆయుధ సామాగ్రిని పెంచుకోవాలి.

(D) రాజకీయ చర్చల ద్వారా శాంతియుతంగా పరిష్కరించుకోవాలి.

3. ఆధునిక కాలంలో మహిళలు కేవలం కుటుంబ బాధ్యతలకు మాత్రమే పరిమితం కారాదు. ఎందుకంటే ? ( )

(A) మహిళలు సమాజంలో సగం ఉన్నారు.

(B) మగవారితో సమానంగా స్త్రీలకు హక్కులున్నాయి.

(C) సమాజ అభివృద్ధిలో మహిళలు కూడా పాల్గొనాలి.

(D) మహిళలకు సహనం ఎక్కువ

4. క్రింద పేర్కొన్న జర్మనీ నియంత హిట్లర్ చర్యలతో నీవు దేనిని ప్రశంసిస్తావు. ( )

(A) ఆర్యజాతి ఆధిపత్యం నెలకొల్పుతానని వాగ్దానం చేయడం

(B) ప్రజలను కదిలించే అద్భుత ప్రసంగాలు ఇవ్వడం

(C) రాజకీయ ప్రత్యర్థులను అరెస్ట్ చేయడం.

(D) పొరుగు దేశాలతో యుద్ధాలు చేయడం.

5. ఈ క్రింది సంఘటనల సరియైన కాలక్రమమేది ? ( )

1. సన్-యట్-సేన్ మరణం
2. నైజీరియా స్వాతంత్ర్యం పొందడం
3. మావో లాంగ్‌మార్చ్ నిర్వహణ
4. వియత్నాం కమ్యూనిస్ట్ పార్టీ ఏర్పాటు

(A) 1,2,3,4 (B) 1,4,3,2 (C) 2,3,4,1 (D) 3,4,2,1

6. అమెరికా అంతటి బలమైన దేశమును వియత్నాం వంటి చిన్న దేశం ఎదిరించడానికి ప్రధాన కారణం ( )

(A) వియత్నాం రైతాంగ పోరాట పటిమ

(B) వియత్నాంకు ఉన్న శక్తిని అంచనా వేయడంలో అమెరికా పొరబడడం

(C) వియత్నాం వ్యతిరేకంగా అమెరికాలో చెలరేగిన నిరసనలు

(D) వియత్నాం ప్రజలలోని జాతీయ భావం, దేశభక్తి

7. నైజీరియాలోని చమురు వనరులలో అధికభాగం ఆగ్నేయ భాగంలో ఉన్నాయి. చమురు లాభాలలో అధిక భాగం తమకు చెందాలని ఆ ప్రాంత ఈబూలు భావిస్తారు. ఈ సమస్యకు సరైన పరిష్కారం ఏమిటి. ( )

(A) చమురు లాభాలు బహుళజాతి కంపెనీలకు పొందటం

(B) ఆ ప్రాంత ప్రజలే అధిక లాభాలు పొందటం

(C) ఒక ప్రాంత సహజ వనరులను ఆ ప్రాంత అభివృద్ధికే ఉపయోగించడం.

(D) సహజ వనరులు దేశ సంపద కాబట్టి దేశ ప్రజలందరికి చెందటం.

8. "ఇరవయ్యవ శతాబ్దపు అత్యంత ముఖ్యమైన వ్యక్తిగా మహాత్మాగాంధీ గుర్తింపు పొందారు" ఎందుకనగా? ( )

(A) శాసనోల్లంఘన ఉద్యమం నిర్వహించడం

(B) క్విట్ ఇండియా ఉద్యమం నిర్వహించడం

(C) సత్యాగ్రహం, అహింసా మార్గాల ద్వారా ప్రపంచ ప్రసిద్ధి చెందిన స్వాతంత్ర్య ఉద్యమాన్ని నడపడం

(D) ఉద్యమ కాలంలో పలుమార్లు జైలు శిక్ష అనుభవించడం.

9. "ఐక్య రాజ్య సమితిలో అయిదు శాశ్వత సభ్యదేశాలకు ఇచ్చిన ప్రత్యేక అధికారాలు అప్రజాస్వామికం" ఎందుకంటే? ( )

(A) ప్రత్యేక అధికారాలు గల ఈ ఐదు దేశాలతో శాంతిస్థాపన సాధ్యం కాదు.

(B) ప్రజాస్వామ్య దేశాల మనుగడ నిర్ణయం మీద ఆధారపడి ఉంది

(C) తమ ఆదేశాలను పాటించేలా ఐక్యరాజ్య సమితిపై ఒత్తిడి చేస్తాయి.

(D) పైవన్నీ

10. ప్రపంచ శాంతికి సంబంధించిన కరపత్రంలో ఉండదగిన అంశం ( )

(A) మలేరియా నిర్మూలన

(B) పేదరికాన్ని నిర్మూలించుట

(C) వివాదాలను శాంతియుత చర్యల ద్వారా పరిష్కరించుట

(D) స్త్రీ, శిశు అక్రమ రవాణా నిరోధం

11. ఈ క్రింది పార్టీలలో "హిందీ వ్యతిరేక ఆందోళన" చేపట్టిన పార్టీ ( )

(A) ఆల్ ఇండియా ద్రవిడ మున్నేట్రకజగం

(B) ద్రవిడ మున్నేట్రకజగం

(C) జన సంఘ్

(D) సోషలిస్ట్ పార్టీ

12. క్రమం తప్పకుండా 5 సంవత్సరాలకు ఒకసారి ఎన్నికలు జరగడం వల్ల కలిగే పరిణామం ( )

(A) ప్రజల సమయం వృథా అవుతుంది.

(B) ఎన్నికల వ్యయం ఎక్కువ అవుతుంది.

(C) అధికారం ఒకరి చేతిలోనే కేంద్రీకృతం అవుతుంది.

(D) అధికారం ఒకరి చేతిలోనే కేంద్రీకృతం అయ్యే అవకాశం ఉండదు.

13. ఈ క్రింది వానిలో ఓటు హక్కు వినియోగానికి సంబంధించిన నినాదం కానిది ( )

(A) ఓటరు చేతికి బ్రహ్మాస్త్రం – ఓటు హక్కు

(B) అవినీతి పరులకు ఓటు, దేశానికి చేటు

(C) ఓటుకు నోటు

(D) ప్రలోభాలకు లోనుకావద్దు – స్వేచ్ఛగా ఓటు వేయండి.

14. ప్రస్తుత సామాజిక ఉద్యమాలలో మౌళిక అంశం కానిదేది? ( )

(A) న్యాయం

(B) కుటుంబం నియంత్రణ

(C) మానవ హక్కులు

(D) ప్రజాస్వామ్యం

15. కింది వానిలో దూబగుంట మహిళలు చేసిన ఉద్యమం ( )

(A) నర్మదా బచావో ఆందోళన

(B) మైరాపైబీ ఉద్యమం

(C) సారా వ్యతిరేక ఉద్యమం

(D) థర్మల్ విద్యుత్ వ్యతిరేక ఉద్యమం

16. క్రింది అంశాలలో పౌరహక్కుల ఉద్యమాల విలువలలో ముఖ్యమైనది ? ( )

(A) వర్గ, వర్ణ వివక్షతను వ్యతిరేకించుట

(B) సమాన హక్కులకోసం పోరాటం

(C) స్వేచ్ఛా పూరిత భావ ప్రకటన


(D) A మరియు B

17. క్రింది వారిలో సమాచార హక్కు చట్టానికి జవాబుదారిగా ఉండే వారు. ( )

1. కేంద్ర సమాచార కమీషనర్
2. రాష్ట్ర సమాచార కమీషనర్
3. ఎన్నికల అధికారి
4. మేయర్

(A) 2, 4 (B) 1, 3 (C) 1, 2 (D) 2, 3

18. ప్రక్క పటంలోని గుర్తు దేనిని సూచిస్తున్నది ( )



(A) ముంబాయి

(B) కోల్‌కతా

(C) ఢిల్లీ

(D) హైదరాబాద్

19. లోక్ అదాలత్ ఏర్పాటులో పొందుపరచని అంశం ( )

(A) కోర్టు రుసుము

(B) విచారణ త్వరితగతిన

(C) న్యాయమూర్తితో నేరుగా సంప్రదించడం

(D) గ్రామ పెద్దల పంచాయితీ తీర్పును అంగీకరించడం

20. పర్యావరణ ఉద్యమంగా చిప్‌కో ఉద్యమం గుర్తింపు పొందడానికి కారణం ( )

(A) అడవులను తరిగిపోకుండా చూడడం

(B) సహజ వనరులను కాపాడడం

(C) నదీజలాలు కలుషితం కాకుండా చేయడం

(D) మొక్కలు పెంచడం.

II. **ఈ క్రింది ఖాళీలను పూరింపుము.** 5 x ½= 2½

21. నాజీల రహస్య పోలీసు దళాన్ని ..... అంటారు.

22. రెండవ ప్రపంచయుద్ధంలో అణుబాంబుల దాడిగి గురైన హిరోషిమా, నాగసాకి పట్టణాలు ..... దేశానికి చెందినవి.

23. రెండవ ప్రపంచ యుద్ధానికి ప్రధాన కారణంగా ..... పేర్కొంటారు.

24. ఆధునిక చైనా నిర్మాతగా ..... ను పేర్కొంటారు.

25. "సారే జహాసే అచ్ఛా" గేయాన్ని ..... రచించారు.

III. **జతపరచండి.** 5 x ½= 2½

26. రాజ్యాంగాన్ని ఆమోదించిన సంవత్సరం	( )	a) 1953
27. రాష్ట్రాల పునర్ వ్యవస్థీకరణ సంఘం ఏర్పాటు	( )	b) 1971
28. క్విట్ ఇండియా	( )	c) 1974
29. గ్రీన్‌పీస్ ఉద్యమం	( )	d) 1969
30. సమాచార హక్కు చట్టం	( )	e) 1942
		f) 1949
		g) 2005
		h) 2008